హైదరాబాద్ వార్త

యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు

గ్రేటర్‌లోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో గుట్టుగా దందా.. చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న వైద్యాధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త

అంబర్‌పేటకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఇద్దరు కూతుర్లు. మరోసారి గర్భిణీ దాల్చిన తన భార్యను స్థానికంగా స్కానింగ్‌సెంటర్‌లో పరీక్షించగా మగ బిడ్డ అని నిర్ధారించారు. బోడుప్పల్‌కు చెందిన ఓ మహిళా ఖమ్మం వెళ్లి స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి పరీక్షించుకోగా మగబిడ్డ అని తేల్చారు. వారు నిర్ధారించినట్లుగానే ఇటీవల రామంతాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రసవించగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇటీవల హయత్‌నగర్‌కు చెందిన మూడు నెలల గర్భిణీ తనకు పుట్టబోయేది మగబిడ్డనో..ఆడబిడ్డనో..అనే విషయం తెలుసుకునేందుకు మలక్‌పేట్‌లోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకుంది. ఇలా నెలనెల సదరు గర్భిణీ ఆసుపత్రి వస్తూ స్కానింగ్ చేసుకున్నప్పుడు సదరు వైద్యురాలు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు సైతం పుట్టబోయేది మగబిడ్డ అంటూ నమ్మబలుకుతూ నెలనెలా డబ్బులు వసూలు చేశారు. తీరా ఆమెకు ఆడబిడ్డ పుట్టడంతో బాధితులు మోసపోయామని తెలుసుకున్నారు. ఇదీ గ్రేటర్‌లోని పలు స్కానింగ్ సెంటర్లలో నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షల దందా జోరుగా సాగుతుంది.దర్జాగా సాగుతున్న ఈదందాను నియంత్రించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుంది. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే సదరు ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేయడంతోపాటు, వైద్యపట్టాను రద్దు చేయడం,జైలు శిక్ష విధించడం వంటి కఠిన నిబంధనలు ఉన్నాయి. కానీ కొందరు వైద్యులు ధనార్జనే ధ్యేయంగా చట్టాలను అతిక్రమిస్తున్నారు.మగవారికి ఏమాత్రం తీసిపోని విధంగా అడపిల్లలు అన్నిరంగాలో రాణిస్తున్నప్పటికీ వారి పట్ల ఇప్పటికీ వివక్ష కొనసాగుతూనే ఉంది. మహిళ గర్భం దాల్చిన తర్వాత పుట్టబోయేది ఆడ,మగ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇదీ చట్ట రిత్యానేరం అని తెలిసినా కొన్ని స్కానింగ్ సెంటర్లు నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. గ్రేటర్ వ్యాప్తంగా సుమారుగా 1500 పైగా స్కానింగ్ కేంద్రాలు ఉన్నట్లు అంచనా. నగర శివారు ప్రాంతాల్లోనైతే ఎక్కడపడితే అక్కడా ఈ కేంద్రాలు వెలశాయి. స్కానింగ్ కేంద్రాలపై అధికారుల నియంత్రణ లేదు. దీంతో స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులిస్తేచాలు కడుపులో ఉన్నది ఆడ,మగ అని చెప్పేస్తున్నారు. ఇతర జిల్లాలల నుంచి వచ్చిమరీ నగరంలో గర్భస్థ లింగనిర్ధారణ చేసుకుంటున్న పరిస్థితి. గ్రేటర్‌లో దాదాపుగా నెలకు 30వేల మంది గర్భిణీలు స్కానింగ్ తీయించుకుంటున్నారు.ఒక్కొక్కరి నుంచి రెండు నుంచి ఎనిమిది వేలవరకు వసూలు చేస్తున్నారు.

అమలుకు నోచుకోని చట్టం...

లింగనిర్ధారణ, భ్రూణహత్యలను నివారించేందుకు ఉద్దేశించిన పిసిపిఎన్‌డిటీ చట్టం అభాసుపాలవుతుంది. ఈచట్టం ఉన్నట్లు ఆయా స్కానింగ్ కేంద్రా ల్లో పోస్టర్లు అతికించి, లోపల మాత్రం యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలుచేస్తున్నా పటి ్టంచు కోవడం లేదు. ఈచట్టం ఏర్పడి 25ఏళ్లు అవుతుంది.

దీనిని ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతోపాటు జైలుశిక్ష పడుతుంది.కానీ ఇప్పటివకు ఏఒక ్కరు జైలుగడప కాదుగకదా కోర్టు మెట్లు ఎక్కలేదు. దీన్నిబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పనితీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఎలాంటి శిక్ష విధిస్తారు..

నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వైద్యుడితో పాటు సిబ్బందికి మూడేళ్లు జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తారు. అదే నేరాన్ని మళ్లీ చేస్తే ఐదేళ్ల వరకు జైలు, రూ.50 వేల జరిమానా విధించే అవకాశంఉంది. వైద్యులు జైలుశిక్ష అనుభవిస్తే వారిగుర్తింపును రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నుంచి రెండేళ్ల వరకు రద్దు చేస్తారు. వైద్యులు మరోచోట వైద్యవృత్తిని చేపట్టేందుకు వీలుండదు.

రెండోసారి శిక్షపడితే మెడికల కౌన్సిల్ రిజిస్టర్ నుంచి పేరును శాశ్వతంగా తొలగిస్తారు. అలాగే గర్భిణీకి ఇష్టం లేకుండా గర్భస్రావం చేస్తే బాధ్యులైన వారికి జీవితకాలం శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది.

లైసెన్స్ లేని 'మ్యూజిక్'

రాజధానిలో అక్రమంగా నడుస్తున్న పబ్‌లు ఎన్నో పోలీసు అనుమతి లేకుండానే కార్యకలాపాలు తనిఖీలు చేసినా కేసులతో సరిపెడుతున్న వైనం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నగరంలో ప్రతి పబ్ అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ తీసుకోవాల్సిందే. ఇది లేకపోతే కేవలం ఓ బార్ మాదిరిగా వ్యవహరించాలే తప్ప మ్యూజిక్‌కు అనుమతి ఉండదు. ఇప్పటికే సిటీలో అనేక పబ్‌లు ఈ అనుమతి లేకుండానే యథేచ్ఛగా కార్యకలాపాలు సాగించేస్తున్నాయి. అప్పుడప్పుడు దాడులచేస్తున్న పోలీసులు సైతం ఓ బెయిలబుల్ కేసు నమోదు చేసి చేతులు దులుపుకొంటున్నారు. పోలీసు నిబంధనల్ని పట్టించుకోని వారి విషయం ఇలా ఉండే.. కొందరు పబ్స్ యజమానులు తాము ఈ అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసినా అనుమతి లభించట్లేదని ఆరోపిస్తున్నారు.

పదేళ్ల క్రితం నిలిచిపోయిన విధానం..

నగరంలో ఒకప్పుడు పబ్స్‌కు లైసెన్సులు జారీ చేయడంలో పోలీసు విభాగానికి కీలక పాత్ర ఉండేది. వీళ్లు సైతం క్లియరెన్స్ ఇస్తేనే పబ్ నడిచేందుకు అనుమతి ఉండేది. 2015 నుంచి అమలులోకి వచ్చిన ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంతో ఈ పద్ధతికి ఫుల్‌స్టాప్ పడింది. వ్యాపార సంస్థల ఏర్పాటును ప్రోత్సహించడం కోసమంటూ పబ్‌కు పోలీసు లైసెన్స్ విధానాన్ని ప్రభుత్వం అటకెక్కించేసింది. ఫలితంగా కొన్నాళ్లు పరిస్థితులు సజావుగానే ఉన్నా.. ఆపై అసలు సమస్యలు మొదలయ్యాయి. అనేక పబ్స్ ఉల్లంఘనలు, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్లుగా మారిపోయాయి. ఈ విషయం పై హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. కోర్టు ఆదే శాలను పరిగణనలోకి తీసుకున్న నగర పోలీసులు 2022 నుంచి పాత విధానాన్ని పునరుద్ధరించారు.

అధికారిక వెబ్సైట్ ద్వారానే దరఖాస్తు..

వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎంటర్‌టైన్‌మెంట్, ఎమ్యూజ్‌మెంట్ లైసెన్సుల జారీకి నగర పోలీసులు 2022 డిసెంబర్ 20 నుంచి శ్రీకారంచుట్టారు. పోలీసుస్టేషన్లు, ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే జారీ చేసే విధానం ప్రారంభించారు. ఈ అవకాశంతో కూడిన నగర పోలీసు వెబ్‌సైట్ కొత్త వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా దరఖాస్తును 15 నిమిషాల్లో సబ్మిట్ చేసేందుకు ఆస్కారం ఏర్పడింది. దీన్ని పరిశీలించే పోలీసుల విభాగం కొత్త లైసెన్సును 30 రోజుల్లో, రెన్యువల్‌ను 15 రోజుల్లో పూర్తిచేసేలా సమయాన్ని నిర్దేశించారు. దీనికి ముందు స్థానిక శాంతిభద్రతల విభాగం(ఎల్ అండ్ ఓ), ట్రాఫిక్ డీసీపీలు దరఖాస్తుదారుడు పబ్ ఏర్పాటు చేయనున్న భవన్నాన్ని పరిశీలించేలా నిబంధనలు రూపొందించారు.

పక్కా పరిశీలన తర్వాతే అనుమతి..

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అధికారులు ఆ పబ్ ఉన్న ప్రాంతం, చుట్టుపక్కలవారికి ఏవైనా ఇబ్బందులు కలుగుతాయా? సౌండ్ పొల్యూషన్‌కు అస్కారం ఉందా? అవసరమైన స్థాయిలో పార్కింగ్ వసతులు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తారు. అవసరమైన అన్ని నిబంధనల ఉంటేనే అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ జారీ చేయాలిసందిగా కోరుతూ నగర కొత్వాలకు సిఫార్సు చేస్తారు. ఈ విభాగం కొత్తగా ఏర్పాటు చేయబోయే పబ్స్‌కు మాత్రం కాదు. అప్పటికే ఉన్న వాటికి వర్తిస్తుంది. సరైన పార్కింగ్ వసతి లేని వారిని నిర్ణీత సమయం ఇచ్చి పార్కింగ్ వసతి ఏర్పాటు చేసుకునే అవకాశం ఇస్తారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ బయటకు రాకుండా చర్యలు తీసుకునేలా చేస్తారు. కేవలం రాత్రి వేళల్లో కాకుండా ఏ సమయంలో ఈ పబ్స్‌లో వచ్చే శబ్దాలతో స్థానికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటారు.

వాళ్లు తీసుకోరు.. వీళ్లు అడిగినా ఇవ్వరు..

ఎమ్యూజ్‌మెంట్ లైసెన్స్ విధానం పునరుద్ధరించి 21 నెలల దాటుతున్నా.. ఇప్పటికీ నగరంలోని అనేక పబ్స్ ఇది లేకుండా, కేవలం ఎక్సైజ్, జీహెచ్ ఎంసీ అధికారులు ఇచ్చిన పర్మిషన్లతో నడిపించేస్తున్నారు. పోలీసు స్టేషన్ల వారీగా పబ్ల జాబితా రూపొందించి, వాటిలో ఎన్నింటికీ ఎమ్యూజ్మెంట్ లైసెన్స్ ఉంది? ఎన్ని దరఖాస్తు చేశాయి? ఎన్ని ఈ నిబంధనల్ని పట్టించుకో వట్లేదు? అనే అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ..పోలీసులు మాత్రం అప్పుడప్పుడు దాడుల చేస్తున్నారు. లైసెన్స్ లేదంటూ ఓ కేసు నమోదు చేసి చేతులు దులుపుకొంటున్నారు. లైసెన్స్ తీసుకోని వారి విషయం ఇలా ఉంటే.. కొందరు దీన్ని పొందాలనే ఉద్దేశంతో దరఖాస్తు చేసినా.. పోలీ సులు పట్టించుకోవట్లేదు. కొత్త లైసెన్సు జారీ 30 రోజుల్లో, రెన్యువల్ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేసేలా గడువు నిర్దేశించుకున్నా ఇది అమలు కావట్లేదు. ఈ విషయం తెలిసిన మిగిలిన పబ్స్ యజమానులూ దరఖాస్తుచేయడానికి వెనకడుగు వేస్తున్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అనిల్ కుమార్ చారి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కార్వాన్ నియోజకవర్గానికి చెందిన వై.అనిల్ కుమార్ చారి నియమితులైనారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంటు పరిశీలకులు గంగిడి మనోహర్ రెడ్డి ఆయనకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వై. అనిల్ కుమార్ చారి మాట్లాడుతూ... తనపై నమ్మకముంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించిన పార్టీ అధినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు పాండు యాదవ్, డిజ్వర్ సింగ్, ఆకుల గోవర్ధన్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనిల్ కుమార్ చారికి నియామక పత్రం అందజేస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి

అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : అత్తింటి వేధింపులు భరించలేక ఒక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన రవళి(25)కి మోత్కూరు మండలం, పాటిమట్ల గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డితో 2019తో వివాహం జరిగింది. పెళ్లయిన మూడునెలల నుంచే భర్త, అత్త,మామ, ఆడబిడ్డల వేధింపులు రవళికి ఎక్కువైనట్లు బంధువులు తెలిపారు.అనంతరం హైదరాబాద్‌కువచ్చి ఉప్పల్ చిలుకానగర్‌లో నివాసం ఉంటున్నాడు.వీరికి సాత్విక(5), పునర్విక (3) ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏడాది క్రితం భార్య, పిల్లలను వదిలేసి రాజశేఖర్‌రెడ్డి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. దీంతో పిల్లకు అధార్ కార్డు కూడా లేదని వారు వాపోయారు. బిటెక్ చదివిన రవళి చిలుకానగర్‌లో స్కూల్ టీచర్‌గా పని చేస్తుందని, భర్త వదిలి వెళ్లిపోవడం, పిల్లలు అధార్ కార్డు లేకపోవడంతో స్కూల్ పిల్లకు ఆడ్మిషన్ ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. భర్త ఆచూకీ తెలుసుకుని పిల్లలను భర్త వద్ద వదిలివేసి వచ్చింది. దీంతో భర్త కుటుంబం నుంచి రవళికి వేధింపులు ఎక్కువ అయినట్లు తెలిపారు. గత శనివారం నగరంలోని ఒక పంక్షన్‌కు వచ్చిన రవళి అత్త, మామలు రవళి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. అదే రోజు రాత్రి వారు వెళ్లిన తర్వాత ఆమె గుర్తు తెలియని విషం సేవించిందని, దీంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రవళి ఆమె భర్త, అత్త, మామ వేధించడం వల్లే పురుగులు మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని బందువులు పేర్కొన్నారు. దీనిపై ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవళి మరణానికి కారణమైన భర్త, అత్త,మా, ఆడబిడ్డలపై చర్యలు తీసుకోవాలని బందువులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చార్మినార్‌ను తిలకిస్తున్న ప్రముఖ ఆంగ్ల గాయకులు, గిటారిస్ట్ ఎడ్.షీరన్

చార్మినార్‌ను తిలకించిన ప్రముఖ ఆంగ్ల గాయకులు గిటారిస్ట్ ఎడ్ షీరన్

చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : చారిత్రక చార్మినార్‌ను ఆదివారం ఇంగ్లాండుకు చెందిన ప్రముఖ ఆంగ్ల గాయకులు,రచయిత,గిటారిస్ట్ ఎడ్.షీరన్ తిలకించారు. ఆదివారం ఉదయం పన్నెండున్నర గంటల సమయంలో గిటారిస్ట్ ఎడ్.షీరన్ చార్మినార్‌ను తిలకించటానికి వచ్చారు. అద్భుతమైన చార్మినార్‌ను తిలకించి ఆయన ఎంతో అనుభూతికి లోనయ్యారు. చార్మినార్ ఆవరణలో షీరన్ ఫోటోలు దిగారు.కాగా చార్మినార్‌ను తిలకించటానికి వచ్చిన పర్యాటకులు ఆంగ్ల గాయకులు, గిటారిస్ట్ షీరన్‌ను చూడటానికి వచ్చారు. హైదరాబాద్ పాతబస్తీకి ప్రముఖ ఆంగ్ల గాయకుడు,గిటారిస్ట్ ఎడ్.షీరన్ వచ్చిన సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాలలో చార్మినార్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

బాగ్‌లింగంపల్లిలో బడ్జెట్ ప్రతుల దగ్ధం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి కల్పనకై నిధులు కేటాయించకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైద్రాబాద్ సెంట్రల్ సిటి కమిటీ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా,యువజన వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా బాగ్ లింగంపల్లి లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ యువజన, విద్యార్థి వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా ఈ బడ్జెట్‌ను పెట్టారని కార్పోరేట్లకు రాయితీలు ఇస్తూ పేదప్రజలపై భారాలు మోపేవిధంగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలు లేవని,మోదీ ప్రభుత్వ గత పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు.చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రొత్సహిస్తామని చెబుతున్న కేంద్రప్రభుత్వం ఎలాంటి రాయితీలును ప్రకటించలేదు. మొత్తం బడ్జెట్ లో నిరుద్యోగం అనే పదాన్నే ప్రస్తావించకపోవడం దేశంలో యువతను విస్మరించిందని అన్నారు.దేశంలో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి మిగతా రాష్ట్రాలకు మొండి చేయి చూపిందన్నారు. రాష్ట్ర విభజనలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా నిధులు కేటాయించకుండా రాష్ట్రాన్ని పూర్తిగా నిరర్థ్యం చేస్తుందన్నారు. రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిధులు రాబట్టంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దామెర్ల హాష్మీబాబు, ఎండి జావిద్,జిల్లా నాయకులు క్రాంతి, రాజయ్య, దేవేందర్, జావిద్,మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినబడ్జెట్ దేశంలోని ఆధిపత్య వర్గాలు ముఖ్యంగా గుజరాత్ కార్పోరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ విమర్శించారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బహుజన లెఫ్ట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా సూర్య ప్రకాష్, బహుజన లెఫ్ట్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములుతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తగిన నిధులు సాధించడంలో రాష్ట్రం నుండి ఎన్నికైన 8 మంది బిజెపి ఎంపీలు విఫలమయ్యారని దండి వెంకట్ ఆరోపించారు. హైదరాబాద్ రాజధాని అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులు చుట్టూ తిరిగి అనేక వినతి పత్రాలు ఇచ్చినా కేంద్ర, ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలేదని, అదేవిధంగా ఉత్తర తెలంగాణజిల్లాల నుండి నేటికీ లక్షలాది మంది బహుజన శ్రామిక వర్గ ప్రజలకు చెందిన యువత ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తున్నారని దండి వెంకట్ తెలిపారు. తెలంగాణ జిల్లాల్లోని 10 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయికపోవడం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు తేటతెల్లం చేసిందన్నారు. రైతాంగం, వ్యవసాయ కార్మికులకు, సంఘటిత రంగంలో పని చేస్తున్న కోట్లాదిమంది బహుజన శ్రామిక వర్గానికి, భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కంటే కార్పోరేట్ కంపెనీలకు దేశ సంపద దోచిపెట్టే బడ్జెట్ అని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేసి బోర్డుకు చైర్మన్‌ను నియమించిన కేంద్ర ప్రభుత్వం బోర్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేరకపోవడం ప్రభుత్వ దివాలాకోరుతం తెలుస్తుందన్నారు.హైదరాబాద్ నుండి పూనే, ముంబైకి అదుపు రైళ్లను సాధించడంలో, నిజామాబాద్, నిర్మల్ ఆదిలాబాద్, కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి హైదరాబాద్ కు లింక్ చేస్తూ రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న దండి వెంకట్

'బృందావన్ కాలనీలో స్వచ్ఛ భారత్'

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాండు యాదవ్,రావుల భాస్కర్, కొవ్వకుల బాబు, టి.చిన్న, శివరాజు, ఎ.శంకర్ రెడ్డి, అమర్, రమేష్‌రెడ్డి, ఉత్తమ్, జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్ వైజర్ సామేష్, పారిశుద్ధ్యం సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో పరుపుల కంపెనీలో అగ్ని ప్రమాదం

అగ్ని ప్రమాదంలో కాలిపోతున్న వస్తువులు

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన పరుపుల కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది.దీంతో అక్కడే పనిచేస్తున్న పలువురు కార్మికులు గమనించి తప్పించుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భగాయత్‌లోని మర్పీ పరుపుల కంపెనీలో భారీ షెడ్డు ఏర్పాటుచేసి అందులో పరుపులు తయారు చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో పరుపుల కంపెనీ నుంచి మంటలు రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ ఎలక్షన్‌రెడ్డి అక్కడికి చేరుకుని జిహెచ్ఎంసి డిజాస్టర్ టీమ్‌తో కలిసి మంటలు అర్పివేశారు. కార్మికులు పనిచేస్తున్న సమయంలోనే వెనుక వైపు నుంచి మంటలు చెలరేగినట్లు తెలిపారు. ఫైర్‌సేఫ్టీ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలు అర్పివేశారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాతబస్తీ కిషన్‌బాగ్ కిరాణాషాపులో...

చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పాతబస్తీలోని ఓ కిరాణాషాపులో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగిన సంఘటన బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రఘనాథ్ కథనం ప్రకారం... కిషన్‌బాగ్ చౌరస్తాలో జావిద్ అహ్మద్‌కు నాలుగు అంతస్థుల భవనం ఉంది. భవనంలో జావిద్ అహ్మద్ కిరాణా షాపును నిర్వహిస్తున్నాడు.షాపులో పెద్దఎత్తున పలురకాల సామానులు నిల్వ ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రమాదవశాత్తు కిరాణా షాపు నుంచి మంటలు లేచాయి. పొగలు వ్యాపించటంతో స్థానికులు బహదూర్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక దళాలను రప్పించి మంటలను ఆర్పివేశారు.అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.కిరాణా షాపులోని వస్తువులు కాలిపోయాయి. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగి ఉండ వచ్చని భావిస్తున్నారు.ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం..

జీడిమెట్ల, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : ఇంటి నుండి బయటికి వెళ్ళిన ఓ మహిళ అదృశ్యమైప సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రస్మి ఆనంద్ (26)కు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు. వారు ఒరిస్సాలో నివాసం ఉండేవారు. గత కొద్దిరోజులుగా భార్యభర్తలకు మనస్పర్థలు కావడంతో సూరారం పాండు బస్తీకి వచ్చింది. అప్పటి నుండి జీడిమెట్లలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుండేది. కాగా జనవరి 30వ తేదీన ఎప్పటిలాగానే ఉదయం 9 గంటలకు పనికి వెళ్తున్నానని ఇంటి నుండి బయటకు వెళ్ళింది. ఎంతకు ఇంటికి తిరిగిరాకపోవడంతో ఆమె సోదరుడు తెలిసిన వారిని, బంధువులను, చుట్టుప్రక్కల వారిని అడిగిన ఆచూకి తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచాన్ని ఆకర్షించనున్న లక్షడప్పుల ప్రదర్శన

మంద కృష్ణ మాదిగ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఈ నెల 7న జరగబోయే వేల గొంతుకలు.. లక్షడప్పుల అతిపెద్ద సాంస్కృతిక ప్రదర్శన కేవలం తెలంగాణ మాత్రమే కాదని, యావత్ ప్రపంచం దృష్టిని ఆకర

కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేస్తున్న సామ రంగారెడ్డి

మహిళ సాధికారికతోనే అభివృద్ధి : చింతల

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మహిళా సాధికారికతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీలో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ కాలంశెట్టి లయ ఆధ్వర్యంలో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ఎన్పవర్మెంట్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్లు శిక్షణ పొందిన వారికి కార్పొరేటర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్‌తో పాటు ముఖ్యఅతిథులుగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అందరూ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల జీవన ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఉచితంగా పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్న హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. రాబోయే అనంతరం లక్కీడ్రాలో విజేతలకు కుట్టు మిషన్‌లు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వరకుమార్, నీరజ, కాశీనాథం, కాలనీవాసులు కాలంశెట్టి హరిబాబు, గోపాల్, ప్రేమ్‌బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ పదవీ విరమణ

మహమ్మద్ యాసినను సన్మానిస్తున్న సహ ఉద్యోగులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: నాగోల్ ఆర్టిఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ యాసిన్ పదవీ విరమణ పొందారు. పదవి విరమణ కార్యక్రమం నాగోల్ ఇంచార్జ్ ఆర్టీఓ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో నాగోల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేటిసి రమేష్ హాజరై యాసిన్‌తో తనకి ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా యాసిన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాసిన్ బ్యాచ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్, నాగోల్ సిబ్బంది పాల్గొని సన్మానించారు.

ఉచిత వైద్య శిబిరానికి అపూర్వస్పందనం

శిబిరంలో పాల్గొన్న వైద్యులు, కాలనీవాసులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఆసుపత్రి వారు కాలనీవాసుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ నాయకుడు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నాగోల్ సుప్రజా ఆసుపత్రి డీజీఎం ఏవి.రావు ఆధ్వర్యంలో ఆదివారం చైతన్యపురి డివిజన్ భవానినగర్‌కాలనీ మహిళా సంక్షేమ సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలోని పలువురికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేయడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్‌కుమార్, గిరిధర్, ప్రకాష్, ఆసుపత్రి వైద్యులు కార్తికేయన్, భరత్, నాగరాజ్, సోనీ, దివ్య, అనూష సిబ్బంది పాల్గొన్నారు.

పద్మారావును పరామర్శించిన కృష్ణమాదిగ

పద్మారావుగౌడ్‌ను కలిసిన మందకృష్ణ మాదిగ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఇటీవల గుండెపోటుకు గురై కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్‌ను ఎంఆర్‌పీఎస్. వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదివారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో కలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదే విధంగా ఈ నెల 7 వ తేదిన తన ఆధ్వర్యంలో ఎల్.బీ.స్టేడియం నుంచి నిర్వహించే వేల గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని మంద కృష్ణ మాదిగ ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ను కోరారు. అందుకు పద్మారావు గౌడ్ సానుకూలంగా స్పందించి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ, యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, బీ.ఆర్.ఎస్. నాయకుడు లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'వెయ్యి గొంతులు లక్ష డప్పుల'ను విజయవంతం చేయండి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం అడ్డగుట్టలో ఎంఆర్పిఎస్ నేతలు వేణుగోపాల్ మాదిగ జోగు దశరథ మాదిగల ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. పెద్దయెత్తున విజయవంతం చేయాలని వారు కోరారు.

అడ్డగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై వర్క్‌షాప్

పంజగుట్ట,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త): బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లోని యూరో ఆంకాలజీ విభాగం వారు యూరో ఆంకాలజీలో రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించింది. వర్క్ షాపులో హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ విభాగపు అధిపతి డా. టిఎస్ రావ్ మార్గదర్శకత్వంలో యూరో ఆంకాలజీ విభాగపు అధిపతి డా. రాకేష్‌శర్మ నేతృత్వంలోని సుశిక్షితులైన శస్త్రచికిత్స నిపుణులు అత్యాధునిక రోబోటిక్ సర్జికల్ సిస్టంను ఉపయోగించి ఎలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయవచ్చో లైవ్‌లో ప్రదర్శిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల పాటూ రొబోటిక్ సర్జికల్ వ్యవస్థను ఉపయోగించి ప్రొస్టటెక్టమీల నుండి లాప్రోస్కోపిక్ సిస్టెటమీస్ లతోపాటు ఖచ్చితత్వంతో కూడిన నెఫ్రెక్టమీస్ వరకు పలు రకాలైన శస్త్ర చికిత్సలను డా. రాకేష్‌శర్మ, సీనియర్ యూరో ఆంకాలజిస్టు, యూరో ఆంకాలజీ విభాగాధిపతి నేతృత్వంలో డా. శ్రీవత్స నరసింహ, డా. అశ్విన్ గిరిధర్, డా. అమిరేష్ మోహన్ లతో కూడిన శస్త్రచికిత్స నిపుణుల బృందం ద్వారా వివరించబడ్డాయి. రెండు రోజుల పాటు నిర్వహించబడిన ఈ వర్క్ షాపును ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, చైర్మన్, ద్వారా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, మాట్లాడుతూ రొబోటిక్ సర్జరీ సిస్టంను హాస్పిటల్‌లో గతంలోనే అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ఈ వ్యవస్థను ఉపయోగించి సుమారు ఎనిమిది వందలకి పైగా శస్త్రచికిత్సలను చేయడం ఒక రికార్డని తెలుపుతూ జనవరి చివరి రోజు అత్యాధునిక నాలుగవ జనరేషన్ డావిన్సి రాబొటిక్ వ్యవస్థను హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర హాస్పిటల్స్ కన్నా బసవతారకంలో ఈ రొబోటిక్ శస్త్ర చికిత్సలను అత్యంత అందుబాటైన ధరలలో చేస్తున్నామని వివరించారు. ఇలా ఎప్పటికపుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవస్థలను బసవతారకం ప్రవేశపెడుతుందని వాటి ద్వారా సంపాదించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని పంచడానికి ఇలాంటి ఎన్నో వర్క్ షాపులను నిర్వహిస్తోందని ప్రకటించారు. అంతే గాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో చోట్ల ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను హాస్పిటల్ నిర్వహిస్తోందని తద్వారా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే ప్రయత్నం చేస్తోందని కూడా వివరించారు.



ప్రత్యేక వర్క్ షాపులో పాల్గొన్న యూరో ఆంకాలజీ విభాగం

మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న "2002-2003 బ్యాచ్" విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన నాటి ఉపాధ్యాయులు ఫసియోద్దీన్, యాదగిరి, కమలసింగ్, ప్రభావతి, శ్రీదేవి, అనిత, శైలజ పాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు నవీన్, శ్రీను, సంతోష్, రాఘవేందర్, పద్మారావ్, దేవేందర్, రాజు, నర్సింగ్, శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణ, రమేష్, అనంతరావ్,స్వప్న, విజయలక్ష్మీ, సరిత, రాధిక, శోభ, సౌందర్య, విజయ నిర్మల, దీప, రజని, మాధవి, నాగరాణి, నవనీత ఇలా అందరూ ఆ పాత మధుర జ్ఞాపకాల జడివానలో తడిసి ముద్దయ్యారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్న వారు, ఉన్నత స్థాయి వ్యాపారాలు, రాజకీయ పదవులలో ఉన్న వారంతా అక్కడికి వచ్చి తమతమ హోదాలు మరిచి అరేయ్... ఓరేయ్... అంటూ తమ స్నేహితులను నిక్‌నేమ్‌లతో పిలుచుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనంద సాగరంలో మునిగి తేలారు. తరగతి గదుల్లో ఏ బేంచీలో కూర్చునే వారు? ఏ ఆటలంటే, ఏ వంటలంటే తమ స్నేహితులకు ఇష్టమో గుర్తు చేసుకొని, అలనాడు చేసిన అల్లరి, చిలిపి చేష్టలను జ్ఞప్తికి తెచ్చుకొని నవ్వుల జడివానలో మునిగితేలారు. అన్నింటిని మరిచి చిన్న పిల్లల్లా మారిపోయి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను జీవితాంతం గుర్తు పెట్టుకునేలా ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని కిస్మత్‌పూర్ ఏఇ మల్లేష్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11.కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆర్.వి.నిర్మాణ్, ట్రంప్ విల్లాస్, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్‌కి విల్లా, ఖాదర్, ఎన్ఆర్ఐ కాలనీలలో ఉదయం 11.గంటల నుంచి మధ్యాహ్నం 3.గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని వివరించారు.

ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి ఇవ్వటంతో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఆదివారం బషీర్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వలీ ఉల్లా షరీఫ్, బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిలు పులిపాటి రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,బోయ నగేష్,కె.రవిరాజ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందునే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపించిందని వారు తెలియజేశారు.

ధర్నాకు తరలి వెళుతున్న పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

టైక్వాండోలో శిక్షణ పొందినవారికి బెల్ట్స్, సర్టిఫికెట్స్ వంపిణీ చేస్తున్న దృశ్యం

పిల్లలు ఆత్మ రక్షణ కళలల్లో ప్రావీణ్యం పొందాలి

-బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మహిళలు,పిల్లలు ఆత్మ రక్షణ కళలల్లో ప్రావీణ్యం పొందాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ లోని కెనరా బ్యాంక్ పార్క్, జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్స్‌లో హైదరాబాద్ టైక్వాండో మార్షల్ ఆర్ట్ నిర్వాహకుడు, మాస్టర్ బి.కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్, కలర్స్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎ.వినయ్‌కుమార్ పాల్గొని శిక్షణ పొందుతున్న 80 మందికి కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఎ.వినయ్‌కుమార్ మాట్లాడుతు విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందితే తమ స్వయం రక్షణ కొరకు ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు కూడా ఇందులో శిక్షణ పొందితే ఆత్మ రక్షణ,ఆరోగ్యం పెంపొందుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామినర్ సంజయ్ సింగ్, కోచన్లు మనీష్, రఘు, ఎస్. స్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టైక్వాండో రాష్ట్ర కార్యదర్శి మీర్ వహాజ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జనరంజకమైన బడ్జెట్

నిజాంపేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : బిజెపి జనరంజకమైన బడ్జెట్ వేతన జీవులకు ఆదాయపన్ను భారీ ఊరట నిస్తుందని నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో శనివారం పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 కు సంబంధించిన నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడారు. బడ్జెట్లో దేశంలోని దాదాపు 31 శాతం మధ్యతరగతి ఉద్యోగులకి సంబంధించిన వేతన జీవులకు కొత్త పన్ను విధానం ద్వారా 12 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని స్టాండర్డ్ డిడక్షన్తో 75000 వేళ్ళతో కలుపుకుంటే 12 లక్షల 75 వేల వరకు పన్ను చెల్లించనవసరం లేదని ఈ యొక్క కొత్త పన్ను విధానం ద్వారా సగటు మధ్యతరగతికి చెందిన ఉద్యోగి నెలకి సుమారుగా 10 నుండి 12 వేల వరకు లబ్ది పొందుతారని ప్రస్తుతం ఉన్న పన్ను మినహాయింపు వార్షిక ఆదాయం 5 లక్షల వరకు ఉన్న దానిని 12 లక్షలకి పెంచడమే కాకుండా రెంటల్ ఆదాయాన్ని 2.4 లక్షల నుంచి 6 లక్షలకు పెంచి దానిపైన ఛార్జ్ చేసే టిడిఎస్ కూడా మార్పు చేయడం ద్వారా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజల సంక్షేమంపైన ఎంత భరోసాగా ఉందో తెలుస్తుందని ఇంతటి జనరంజక బడ్జెట్ను ప్రవేశపెట్టినందుకు నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ ఫోటోలకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఓబిసి కార్యదర్శి రవి యాదవ్, లీగల్ సెల్ కన్వీనర్ శేషారావు, ప్రధాన కార్యదర్శి సచిన్, కార్యదర్శి సతీష్ కృష్ణ, సెక్రెటరీ కౌశిక్, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, అధికార ప్రతినిధి సంతోష్, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, కన్వీనర్ సురేష్, పాండు ఇతర సీనియర్ నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

మూసి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మలక్‌పేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మూసి నిర్వాసితులందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారంబాగ్ మూసి పరివాహక ప్రాంతంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి మూసి నిర్వాసితులతో సమావేశమై వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క ఇల్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పేరుతో విపరీతంగా దోపిడీ చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. సంవత్సరం నుంచి కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను చేపట్టడంతో పాటు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని తెలిపారు. పేద రైతులు, వ్యవసాయం చేస్తున్న వారికి రైతుబంధును ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయం చేయని వారికి రైతుబంధు ఇవ్వడం కుదరదని చెప్పారు. గత పది సంవత్సరాలలో కెసిఆర్ అభివృద్ధి పేరు చెప్పి మూసి పరివాహ ప్రాంత వాసులకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రధాని మోడీ ఫ్రెండ్స్ కు లబ్ది చేకూర్చేలా ఉందని, తెలంగాణ రాష్ట్రం అంటే కేంద్రానికి చాలా చిన్న చూపు ఉందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చాలా అన్యాయం చేసిందని, రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరు మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్రానికి నిధులు ఏమి తెచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్, మహమ్మద్ షకిల్ , డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, షాహిద్, చక్రపాణి తదితరులు

ముసారాంబాగ్ మూసి పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్న చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు

నేడు పుష్కర కుంభాభిషేక మహోత్సవం

పాల్గొననున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ రోడ్డునం.1లోని జ్ఞానసరస్వతి దేవాలయ స్థాపించి పుష్కరకాలం అయినా సందర్భంగా దేవాలయంలో కాలనీ అసోసియేషన్, దేవాలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించే పుష్కర కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్దఎత్తున హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష : భాస్కర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షత చూపించారని టీపీసీసీ సబ్యుడు దేప భాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని, అయినా నిధులు తేవడంలో పూర్తిగా విఫలం అయ్యారని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. గత నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 3 లక్షల కోట్లకు సంబంధించిన పథకాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని, తెలంగాణకు మాత్రం కేంద్ర ప్రబుత్వం మొండి చేయి చూపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, నందిగామ నరసింహ, వెంకటేష్‌గౌడ్, రాజునాయక్, మన్న రవి, శ్రీధర్, వంశిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు

ఓల్డ్ మలక్ పేట్ లో డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్న డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్ధిన్ షఫీ, ఏఎంహెచ్ఓ రుద్ర భాస్కర్

మలక్‌పేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త: పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్ధిన్ షఫీ పేర్కొన్నారు. డివిజన్ లోని పలు ప్రాంతాలలో జిపిఎస్ విధానంతో ఏర్పాటుచేసిన డస్ట్ బిన్లను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లో చెత్తాచెదారం పేరుకు పోకుండా శానిటేషన్ విభాగం సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా డివిజనల్ లోని వివిధ ప్రాంతాలలో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ రుద్ర భాస్కర్ శానిటేషన్ విభాగం సూపర్ వైజార్ వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీహరిహర నామ స్మరణ 59వ వార్షికోత్సవం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : సికింద్రాబాద్ పికెట్ గార్డెన్‌లో శ్రీహరిహర నామస్మరణ సంఘం వారు నిర్వహించిన 59వ వార్షికోత్సవంలో కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్నాపుల రామకృష్ణ పాల్గొని పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 59 సంవత్సరాలుగా హరిహర నామస్మరణ చేస్తూ హైందవ సమాజాన్ని జాగృతం చేస్తున్న సంఘం వారి కృషి ఎనలేనిదని. వారికి నా పాదాభివందనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ కొప్పునూరి బసప్ప, అధ్యక్షులు సోమ నాగరాజు, ప్రధాన కార్యదర్శి మారోజు హనుమంతరావు, పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమానికి తరలివెళ్లిన నేతలు

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బ్యాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ తరలి వెళ్లారు. ఆయనతో పాటు వందలాధిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మార్కెట్ యార్డు కమిటీ,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

మేకల నగేష్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం ముఖద్వారం స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

అభయాంజనేయస్వామి ముఖద్వారం స్థాపన

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్ న్యూశాంతినగర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం ముఖద్వారం భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, బిజెపి సీనియర్ నేత మార్నెని ఫణీందర్, కొల్లు బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటి నేతలు దాత బియ్య లింగయ్య సహకారంతో ముఖద్వారం స్థాపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు మన్నె సిద్దిరాములు, అధ్యక్షుడు పబ్బతి వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు మన్నె సిద్ది రాములు, ప్రధాన కార్యదర్శి బాదె అంజనేయులు, ఉపాధ్యక్షులు నడిపూడి భాస్కర్, కొండం రాఘవేందర్‌రెడ్డి, తన్నీరు కొండల్ రావు, ముఖ్య సలహాదారులు కావలి శ్రీనివాస్,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, నెత్యనారాయణ, బచ్చ నరసింహా, శివకుమార్, గవ్వల భరత్, అంబటి సందీప్, జి.అజయ్, చిన్న రాజు, ప్రేమ్‌కుమార్, పుష్ప లత, చంద్రకళ, మంజుల, వెంకటలక్ష్మి, మల్లమ్మ, రజితమ్మ సోము బాల మణి, ఈగ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారం తపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కల్పతరువు మ్యూజిక్ డాన్స్ అకాడమీ శిష్య బృందంచే కర్నాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశా పంచరత్న, అన్నమయ్య కీర్తనలు, భజన, త్యాగరాజ కృతులు, నీరజాక్షి, కీర్తన పూజ, వైష్ణవి, మయూఖ తులసి,అష్టలక్ష్మి, గరుడ గమన, రాదే గోవిందా, తరంగం, ఓంకార రూప, కళింగ,నర్తన తదితర అంశాలను కళాకరులు షణ్ముఖి, పృద్వీక, శాన్వి, శర్మదా, అక్షర, సంజన, సాహితి, అనూష, హిమబిందు, హిమవర్ధిత, మహిత,దర్శిని,చార్వి తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

సామాన్యులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ : బిజెపి

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు మద్దతుగా స్వీట్లు పంచుతున్న బిజెపి నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు అనుకూలంగా ఉందని బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ పేర్కొన్నారు. బడ్జెట్‌కు మద్దతుగా ఆదివారం చిలుకానగర్ చౌరస్తాలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12లక్షల వరకు ఆదాయం పన్ను రద్దు చేశారని, కిసాన్ క్రెడిట్ కార్డు రూ.5లక్షలకు పెంచారని తెలిపారు. నిత్యావసర వస్తువులపై భారం తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పి.యాదగిరి, వీరారెడ్డి, ప్రదీప్‌కుమార్, యాదగిరి, దత్తసాయి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, నరిసంహా, శ్రీనివాసాచారి, కాసుల రామకృష్ణ, సతీష్, తెలంగాణ సంపత్, శివ, ప్రభావతి, మమత, కవిత, శివకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ మార్క్స్ స్కూల్ వార్షికోత్సవం

వార్షికోత్సవంలో ప్రదర్శనలు ఇస్తున్న స్కూల్ విద్యార్థులు

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని సెయింట్ మార్క్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ఉత్సవ్ పేరుతో జరిగిన ఈ వేడుకలకు వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమీర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి.

మాజీ సిఎం కెసిఆర్‌కు ఆహ్వానపత్రిక అందజేత

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం మాజీ సిఎం కెసిఆర్‌తో బేటి అయ్యారు. ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసి ఈనెల 15వ తేదిన జరుగనున్న తన కుమార్తె వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి మాజీ సిఎం కెసిఆర్‌తో చర్చించినట్లు తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దంపతులతోపాటు, నీలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. ఆదివారం 'అంకిత' స్వచ్ఛంద సంస్థ, కార్మిక శాఖ సహకారంతో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన, నమోదు కార్యక్రమంపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు, సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనాలు, ఆయుష్మాన్‌భారత్, ఆడ పిల్లల భద్రతా పథకం, అసఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులు, రూ.10లక్షల ప్రమాద బీమా, లేబరు కార్డు, ఇన్స్యూరెన్స్ వంటి పథకాలు సద్వినియోగం చేసుకోవాలాన్నరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక శాఖ అదనపు డాక్టర్ ఇ.గంగాధర్ మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఎన్నో భృహత్తరమైన కార్యక్రమాలను కార్మికులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, వాటన్నింటిని కార్మికులకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఏ ఏ పథకాల వినియోగించుకుంటే ఎటువంటి ప్రయోజనం ఉంటుంది, వాటి వల్ల లాభాలు తదితర అంశాలపై వారిని చైతన్యపర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ రమణాచారి

కార్మిక శాఖ అదనపు డాక్టర్ గంగాధర్‌ను సత్కరిస్తున్న రమణాచారి

బిఆర్ఎస్ నేత రఫీక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : బిఆర్ఎస్ కార్యకర్తలను అన్ని వేలల అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ సబ్దర్‌నగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రఫిక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌లు రఫిక్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, సబ్దర్‌నగర్ అధ్యక్షులు హమీద్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

రఫిక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ స్కూళ్లు అందుబాటులో ఉండాలి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌ను (బిస్మార్ట్‌ను) మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఆదివారం అసోసియేషన్ నూతన కార్యవర్గం వారు హైదరాబాద్ శివార్లలోని జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోనున్న సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కార్యవర్గానికి పూలమొక్క కుండీనిచ్చి అభినందించారు. రాష్ట్రంలో మధ్యతరగతి పిల్లలు చదువుకునేందుకు వీలుగా అందుబాటులో బడ్జెట్ స్కూళ్లు ఉండాలని సూచించారు. మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటైన అసోసియేషన్‌కు సహకరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్‌రెడ్డి, కోశాధికారి జె.శ్రీనివాసరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, సరూర్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బడ్జెట్ స్కూల్ అసోసియేషన్‌ను అభినందిస్తున్న మాజీ మంత్రి

నూతన కార్యవర్గం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో న్యూ నందిహిల్స్ ఫేస్-1 మిడిల్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ సర్వసభ్య సమావేశంలో ఏర్పాటైన కార్యవర్గంలో కార్యనిర్వాహణ అధ్యక్షునిఎం.సూర్యనారాయణ, అధ్యక్షునిగా చల్లా శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రఘునాథ్‌రెడ్డి,కోశాధికారిగా డి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగాజానయ్య పటేల్,గిరిధర్, ఎం.రవీంద్ర ముదిరాజ్, సహాయ కార్యదర్శులుగా మోనాచారి,ఎల్.రవికిరణ్, పురుషోత్తం, గౌరవ సలహాదారులుగా సామ భాస్కర్‌రెడ్డి,జె.బాలరాజు, రఘుమారెడ్డి, కుప్‌సింగ్, కె.నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు పి.గోవిందు, రాందేవ్, శివరాజ్, నరేష్, రాంబాబు ఎన్నికయ్యారు.

మినీ ట్యాంకుబండ్ జిల్లెలగూడ చెరువు కట్టపై భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు వినతి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలో మినీ ట్యాంకు బండ్‌గా తీర్చిదిద్దబడి సుందరీకరణ జరిగిన జిల్లెలగూడ చందన చెరువు కట్టపై శ్రీ సగర భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సగర సంఘం మాజీ మంత్రి, సాంకేతిక మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరింది. ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన సంఘ నాయకులు ఆమెకు ఒక వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మార్క సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మీర్‌పేట్ సంఘం అధ్యక్షుడు ధన్‌రాజ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రాణాప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవాచారి

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణాప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో మొత్తం 221 ఓట్లు ఉండగా 198 ఓట్లు పోలయ్యాయి. ఒక ఓటు చెల్లలేదు. దీపం గుర్తుతో అధ్యక్షుడిగా పోటీ చేసిన మాధవాచారికి 102 ఓట్లు పోలవగా ఇల్లు గుర్తుతో పోటీచేసిన ఆకుల వెంకటేష్‌కు 97 ఓట్లు పోలయ్యాయి 5 ఓట్ల మెజారిటీతో మాదావాచారి అధ్యక్షుడిగా గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాదావాచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో స్థానికులు 3వ సారి కూడా అధ్యక్షునిగా గెలిపించారని గతంలో తాను అధ్యక్షునిగా ఉంటూ బస్తీ సంక్షేమం కోసం ప్రజా ప్రతినిధు, అధికారుల సహకారంతో చేపట్టిన అభివృద్ధిని గుర్తించి తనకు మళ్లీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాదావాచారిని ప్రత్యేకంగా అభినందించారు. బస్తీ ఎన్నికల అధికారులుగా ఊటుకూరి లింగం, రవి, రవిందర్, బాబా, సాయిలు, శంకర్‌లు వ్యవహరించారు.

మాదావాచారిని అభినందిస్తున్న స్థానికులు

చైన్ స్నాచింగ్ పాల్పడిన యువకుడి అరెస్ట్

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్‌లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఒక యువకుడి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ ఎల్లక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌కు చెందిన నేనావత్ మల్లికార్జున్ (19) చదువుకుంటున్నాడు. అయితే మద్యానికి బానిసగా మారి దొంగతనాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో ఈనెల 1వ తేదిన ఇంట్లో నిద్రిస్తున్న అమృత్తమ్మ అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసు తెంపుకుని పరారీ అయినట్లు తెలిపారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి సిసి కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 42 గ్రాముల బంగారు గొలుసు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT; At: L.B.NAGAR
O.S.No. 758 OF 2017

Between:
A. Srilatha, W/o A. Venkat Reddy
Represented by GPA Holder
by Name A.Venkat Reddy ...Plaintiff
AND
K. Chandra Prakash Rao & others
...Defendant Nos. 1 to 7
AND
S. Sushma & Others
...Defendant Nos.8 to 13

To,
1. S. Sushma D/o Late N. Raghunath Rao, Aged about 57 years.
2. N. Sunita D/o Late N. Raghunath Rao Aged about 46 years.
3. V. Pavani D/o Late N. Raghunath Rao Aged about 49 years.
4. P. Sudha Rani D/o Late N. Raghunath Rao, Aged about 55 years.
5. P. Sandhya Rani D/o Late N. Raghunath Rao, Aged about 55 years.
6. N. Anasuya D/o Late N. Raghunath Rao, Aged about 77 years.
All are R/o H.No. 3-4-758/A, Flat No.201, Om Sai Swathi Avenue, Bharkatpura, Hyderabad.

Please take notice that the Plaintiff had instituted the suit with O.S.No.785 of 2017 before the Hon'ble III Additional District Judge, Ranga Reddy District, At L.B.Nagar for Declaration of Title and Perpetual Injunction with regard to residential plots bearing No.474 admeasuring 177 Sq.Yds and plots bearing No.475 admeasuring 180.5 Sq.Yds (total extent 357.5 Sq.Yds.) in Sy.No.66/12 situated at Mansoorabad Village, Saroornagar Mandal, L.B. Nagar Circle, GHMC Limits, Ranga Reddy District and the Defendant No.4 i.e., Raghunath Rao was expired on 30.07.2021 as such you are brought on record as the LR's of Raghunath Rao as Defendant Nos. 8 to 13.
The Hon'ble Court pleased to order for Publication in the esteemed Daily news paper, for your appearance on **18.02.2025 at 10.30 AM** or the Hon'ble Court shall take the necessary proceedings in due course if failed to appear before the Hon'ble Court, the matter will be adjudicated on merits.

M/s. K Jaya Bharath Reddy
(AP/1657/92) Advocates
#Flat No.601, PRP Residency, Pragathi Nagar, SBI Colony, L.B.Nagar, Hyderabad-74, **Ph.No.90100 44288.**

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR JUDGE RANGA REDDY DISTRICT: AT L.B. NAGAR
O.S.No. 61 of 2025

Between:
Gudi Ramanth Karunakarand 3 others ...Plaintiff
And
The Tahsildar, Balapur Mandal, And others ...Defendant

Whereas, Plaintiffs have filed the above suit for declaration, Declaring the Plaintiffs as the absolute owners and possessors of the scheduled properties A to D being legal heirs/ successors of Late Deceased GudiHamsaVeni in respect of **Schedule property A -** all that part and parcel of the Semi-Finished Flat bearing No.201, in the second floor, of the measuring 1166 sq.ft. of built up area (which is inclusive of common areas and balconies) along with an undivided share of 44 sq.yards or 36.78 sq.Mtrs., out of the total extent of 2027.27sq.yards, in the building named as R.V. Devakinandan Apartment in survey No. 110, situated at Narayanaguda, Hyderabad is bounded as follows NORTH: Open to Sky, SOUTH: Open to Sky, EAST: Open to Sky, West:Open to Sky, Staircase & Corridor, **Schedule property B -** all that piece and parcel of land bearing Plot No.175 admeasuring 390 Sq.Yards equivalent to 326.04 Sq.Mts. in Sy.No.93 and 94 of Gurramguda Village and Gram Panchayat, Saroornagar Revenue Mandal (Presently Balapur Mandal), Ranga Reddy District bounded by: NORTH: Neighbours Land, SOUTH: Plot No.174, EAST: Plot No.176, West: 30' Wide Road, **Schedule property C -** all that piece and parcel of land bearing Plot No.176 admeasuring 387 Sq.Yards equivalent to 323.58 Sq.Mts. in Sy.No.93 and 94 of Gurramguda Village and Gram Panchayat, Saroornagar Revenue Mandal (Presently Balapur Mandal), Ranga Reddy District bounded by: NORTH: Neighbors Land, SOUTH: Plot No.177, EAST: 25' wide Road, West: Plot No.175, **Schedule property D -** all that piece and parcel of open Plot No.179, admeasuring 205 Sq.Yards equivalent to 171.40 Sq.Mts. in Sy.No.11/Part, 12/Part, 20/Part, 21/Part, 34/Part, 39/Part, 40/Part, 41/Part, 49/Part and 50 /Part of "JB'S SERENE RESORTS" PHASE-II (DTCP TLP NO. 175/ 2019/H), Situated at Annaboinapally village, Madgula Revenue Mandal, Ranga Reddy District bounded by: **NORTH:** Plot No.178, SOUTH: Plot No.180, EAST: 33'-0" wide Road, **West:** Neighbors Landand the case is coming for the appearance of **Defendant No.4.**

Hence if any person/s or institution/s have any kind of objection or right on title or interest whatsoever, may hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit on the **10th March, 2025 at 10-30 AM** in the forenoon to answer the claim. Take Notice that in default of appearance the suit will be heard and determined in absence. By the order of this court.

Sd/- K. SRIKRISHNA
Advocate
O/o Flat No.207, CSR Enclave, Plot No.42, Huda Complex, Saroornagar, Ranga Reddy District.

PUBLIC NOTICE

This is to inform you that on given instructions by my client i.e., **Smt. B. MANJULA @ DANTUR MANJULA, D/o. B. SREE RAMULU, W/o. Sri. DANTUR DAYANAND,** aged about 48 years, Occ: Housewife, R/o H.No. 4-7-248/1, Esamiya Bazar, Hyderabad, Telangana-500027 as an absolute owner and peaceful possessor avails and intends to enter into an agreement of sale or execute registered sale deed or avail mortgage loan on the schedule property through her registered document and while she misplaced or lost the documents of original registered gift deed bearing document No.9061 of 1988, dated: 10th day of December 1988, registered at Rangareddy (RO) and set of link documents and the same has been applied in mee-seva through Application number 152018072220282363 73 dated: 18-07-2022 and also my client intends to sale or execute registered sale deed or avail mortgage loan on the schedule property through her gift deed document. If anyone has any right, claim, title, interest over the said schedule property, they may approach the undersigned within **07 days** from the date of publication of this notice with all relevant proofs. If no claims are received from any person within said period, my client will be at the liberty to avail loans/agreements/sale on the schedule property as assuming that there are no third-party claims against the schedule property.

SCHEDULE OF PROPERTY

All that Plot No. 138 & 145, total admeasuring 736 Square yards or equivalent to 615.38 square meters (out of 736 Square Yards), in Survey No.36/11, Situated at Vinayaka Nagar Colony, GOPANPALLY VILLAGE, Sherlingam pally Mandal under GHMC, Ranga Reddy District, Telangana State and bounded by: **NORTH :** 30 Ft Road, **SOUTH :** 20 Ft Road, **EAST :** Plot No 139 and 144, **WEST :** NEIGHBOUR'S PROPERTY.

Therefore, I request you to publish a public notice on the required schedule property for an ad against the stolen/ misplaced/lost gift deed bearing document No.9061 of 1988, dated: 10th day of December 1988, registered at Rangareddy (RO) and set of link documents on instructions of my client.

Sd/- SURESH KADARI
High Court Advocate
OFFICE ADDRESS:
H.No. Flat No 301, Radhakrishna Residency, Opp. Vijaya Diagnostic Centre, Road No.2, Anand Nagar, Bandlaguda, Nagole, M M District, Telangana - 500068
Cell: +91 9849 6666 57,
E.mail: kspateladvocate@gmail.com

PUBLIC NOTICE

The general public is hereby informed that our clients **K Manikanta and Bhagyalaxmi** children of **K. Satyanarayana (Late),** states that their father late K. Satyanarayana was the absolute owner and possessor of the R/o H.No.8-4-369/288, situated at Swaraj Nagar, Borabanda, Hyderabad-500 018, Telangana, and they further states that they are 4 children to late K. Satyanarayana namely 1. Swarajalaxmi 2. Rajyalaxmi 3. Bhagyalaxmi and 4. Manikanta and two of the sisters are trying to alienate the said property on their names or any third-party name by threatening my clients without my clients' consent. Whereas my clients are not willing to alienate the said property. Hence whoever deals with the said property mentioned above, our clients are no way responsible and whoever is doing the same are at their own risk. Hence the public notice.

Sd/- M. NARASIMHA CHARY
Advocate
Office address: #LIGH-158, H.B. Colony, Moula-ali, Hyderabad-500 040.
Mobile No. 9949295871
Date: 02.02.2025, Place: Hyderabad.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT: MALKAJGIRI
O.S.No. 53 OF 2025

BETWEEN:
Sri. Vedhanabatla Janaki Srinivas & 2 Others ...Plaintiffs
AND
1. THE MANDAL REVENUE OFFICER, UPPAL
2. THE GHMC, KAPRA, HYDERABAD
3. ALL CONCERNED
...Defendants

NOTICE

The above named Plaintiff has filed the above petition Under Order VII Rule 1 R/W Section 26 of CPC for Declaration of Legal Heir of Late Sri V V Satyanarayana Murthy. The said case stands posted to **10-03-2025.** If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiffs, they may file their objections before the Hon'ble I Addl. Senior Civil Judge at: Medchal-Malkajgiri District Court Complex on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

//By Order//
Sd/- J. SRINIVAS
ADVOCATES
Advocate for the Plaintiff
H.No.17-705/1, Indra Nehru Nagar, Malkajgiri, Hyderabad

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT: AT HAYATHNAGAR
O.S.No. 956 of 2024

Between:
Chikoti Indira & others ...Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal, and another ...Defendants

NOTICE FOR APPEARANCE

To
To whomsoever it may concerned

That the above named plaintiffs have filed the above suit against defendants for Declaration of legal heirs of late Chikoti Venkata Ramana @ Cheekoti Venkata Ramanain respect of below mentioned schedule property and the suit is posted to **20-02-2025** for hearing. As such if any person/ persons is interested in contesting the above Suit, he/they are hereby informed to appear before the above the Hon'ble Court at **10.30 a.m., on 20.02.2025** either in person or through your Advocate duly instructed by you. otherwise, the matter will be decided as per Law.

SCHEDULE OF PROPERTY: All that the property comprised to an extent of 1690 Sq.yards (1419 Sq.Meters) together with well and small shed (27"x15") therein on the Northern side forming part of Sy.No.4 & 307 Part situated at BhaghHayathnagar village and Mandal, Ranga Reddy District, out of the same, out of the same, he is entitled 10% of share of land, which comes to 169 Sq.yards, and bounded by : North : Vacant land to an extent of 944 Sq.yards, belongs to Sri Veeraiah, South : Pucca RCC Building belonging to the Vendor, East : 12 Wide Common passage, West : Land of Ugadi Balaiah.

(By order of the Court)
NALLAGATI RAMBABU
ADVOCATE
H.No. 7-4-22/8, Road No.8, Omkarnagar, Beside Indian Oil Petrol Bunk, Sagar High Way, R.R. District-74. **Cell No. 9949258012**

IN THE COURT OF HON'BLE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O. S. No. 12 OF 2025

Between:
Mrs. Potharlanka Sai Leela & Others ...Plaintiffs
AND
The Tahsildar, Saidabad & Others ...Defendants

To,
All Concerned

Take notice that the above named Plaintiffs filed the above suit for declaring the plaintiffs as legal heirs of Late Potharlanka Bhargava Rao who died on 07.05.2024. If anybody has any objections regarding the claim of the plaintiffs, they should appear before the Hon'ble II Additional Chief Judge, City Civil Court, Hyderabad on **18.02.2025 at 10.30 A.M** either in person or through any Advocate failing which the matter will be decided in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
GANGAM BHARATH RAJ
Advocate
Counsel for Petitioners
OFF: P.S.RAO & ASSOCIATES
LAWYERS, FLAT NO.501, S.V.RESIDENCY, R.NO.1, SAROORNAGAR, RR DISTRICT, HYDERABAD, TS-500035.
CELL NO: 9246333429

IN THE COURT OF HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT: MALKAJGIRI
O.S. No. 33 of 2025

Between:
1. Kara Krishna Murthy, S/o Late Kara Madhav Rao, Aged About: 82 years, Occupation: Retired Employee, Religion : Hindu,
2. Kara Venkata Sethu Madhav, S/o Kara Krishna Murthy, aged About: 53 years, Occupation: Private Employee, Religion : Hindu,
3. Kara Vijaya Lakshmi, D/o Kara Krishna Murthy (W/o Dr. Gavaravarapu Maruthi Subbarao), aged About: 49 years, Occupation: Private Employee, Religion : Hindu, resident of # 12-2-709/18A, Navodaya Colony, Water Tank Lane, Gudimalkapur, Hyderabad- 500 028.
4. Kara Venkata Phani Nanda Kishore, S/o Kara Krishna Murthy, aged About:48 years, Occupation: Private Employee, Religion : Hindu,
(Plaintiffs 1 ,2 and 4 are residents of # 2-82, Ist Street, Vani Nagar, Malkajgiri, Hyderabad- 500 047.) ....Plaintiffs.
And
1. Tahsildar-Malkajgiri.
Secunderabad, Telangana 500026
2. All Concerned. ...Defendants.

Please take notice that the above Suit is filed for Declaring that the Plaintiffs are the only legal heirs of the deceased Late. Kara Radha Satya Vani, who died on 29-08-2003. The same is posted for any objections of concerned persons and the next hearing date is on **18.02.2025 at 10:30 am,** if any person or persons do not appear in person or through their counsel on the said date and time, the case will be heard and determined in their absence.

//By the Order of the Court//
G. UMESH
ADVOCATE
B1/3, Street No.2, Habsiguda, Jamai Osmania, Hyderabad- 500007.
Ph. No: 9030742594

IN THE COURT OF THE HON'BLE 17th SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: HYDERABAD
O.S.No. 78 OF 2025

BETWEEN:
**Sm

అభివాదం చేస్తున్న 57 కులాల నాయకులు

ఎస్సీల్లో వెనుకబడి 57 కులాలకు న్యాయం చేయాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో అన్ని రంగాలలో వెనుకబడ్డ 57 కులాలకు 7 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని ఎస్సీ 57 ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌లను దశాబ్దాలు తరబడి మాల, మాదిగలే అనుభవిస్తున్నారని, అత్యంత వెనుకబడ్డ మిగిలిన 57 కులాలు దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇటీవల ఒక సమావేశంలో 57 ఎంబిఎస్‌సి కులాలు అశపడాలేగాని అత్యంతగా అశపడరాదని తమ కులాలను కించపరిచేవిధంగా మాట్లాడారని ఆయన తప్పుపట్టారు. ఎస్సీల 15 శాతం రిజర్వేషన్‌లను 12 శాతం ఒక మాదిగ కులానికి కావాలనడం వారి అత్యాశ కాదా ? అని వెంకటేష్ ప్రశ్నించారు. మిగతా 3 శాతాన్ని 58 కులాలు పంచుకోవాలంటే ఆది సామాజిక న్యాయం ఏలా అవుతుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బత్తుల పాండు, పోతుల మల్లేష్, నాగయ్య, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా కంటక పాలన కొనసాగుతుంది

బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌గౌడ్

మాట్లాడుతున్న ఆనంద్‌గౌడ్

బేగంబజార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాకంటక పాలన కొనసాగుతుందని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం పాటించడం లేదన్నారు. గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికి ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చాక్నవాడి నాళా కుంగిపోయిందన్నారు. వర్షం కాలం వర్షం కురిస్తే చాక్నవాడి, హిందీనగర్ పరిసర ప్రాంతాలు వర్షం నీటిలో మునిగిపోతాయన్నారు. అలాంటి ప్రాంతాన్ని ఆనుకున్న గోషామహల్ గ్రౌండ్ కొత్త భవనం నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం పట్ల తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అహ్మద్, భజన్‌సింగ్, మహేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, జై అజ్జు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : కార్పొరేటర్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

బస్తీ దవాఖానాను తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్ మోహన్

బస్తీ దవాఖానాలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజన్ పరిధిలోని తారమైదానంలోని బస్తీ దవాఖానాను ఆయన తనిఖీ చేశారు. రోజుకు ఎంత మందిన్ని రోగులకు వైద్యం కోసం వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మహేశ్వర్‌రెడ్డి

చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: అధికారంలో ఉన్నా లేకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కంటోన్మెంట్ లోని 1,6 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బోయిన్‌పల్లి రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. బోయిన్‌పల్లిలోని రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధులు అభివృద్ధి పనులు కొనసాగగా అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను సొంత నిధులతో పూర్తి చేసి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రమేశ్, రాజు, కిషోర్, వీర, క్రిష్ణ, నర్సింగ్, శ్రీను, సుభాష్, బాల్‌రాజ్, నాగ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బేగంబజార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: గండిహన్‌మాన్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు మైలాహిమీట్, మహబూబ్‌కాలనీ, నటరాజ్ ఐస్ ఫ్యాక్టరీ, నటరాజ్‌నగర్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

కంటోన్మెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 5వ వార్డు కంసరి బజార్,హన్‌మాన్ టెంపుల్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

దీక్ష వాయిదా.. లక్ష డప్పులు..వేల గొంతులకు మద్దతు

వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఈ నెల 6వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించతలపెట్టిన దీక్షను వాయిదా వేసుకున్నానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ చెప్పారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఈ నెల 7వ తేదీన లక్ష డప్పులు-వేల గొంతుల కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో అందరి అశయం ఒక్కటే అయినందున తాను దీక్ష విరమించుకుని కృష్ణమాదిగకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ఈ మేరకు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కృష్ణమాదిగ తనతో మాట్లాడటం జరిగిందని ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. 7వ తేదీన జరిగే కార్యక్రమంలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చాలా గోప్పదని, ఆ ఘనత కోర్టుకే దక్కుతుందని, ఏ రాజకీయ పార్టీకి దక్కదన్నారు. వర్గీకరణను 100రోజుల్లో చేస్తామని గతంలో బిజెపి హామీ ఇచ్చిందని, 11 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్నప్పటికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టలేకపోయిందని ఆరోపించారు. అనేక బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించిన కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లును ఎందుకు అమోదించలేకపోయిందని ఆయన ప్రశ్నించారు. వర్గీకరణపై బిజెపికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డికి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు యాదన్న, లక్ష్మి, అంజన్న, శాంతికిరణ్, వెంకట్, చందు, తిరుమలేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్



శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

కనుల పండువగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

తార్నాక, ఫిబ్రవరి 2ప్రభాతవార్త: లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్‌లో తక్షశిల స్కూల్లో ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుక కనుల పండువగా నిర్వహించారు. పెద్దఎత్తున ఆర్యవైశ్యులతో పాటు స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులతో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలు సుభిక్షం గా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో శ్రీనివాసుడి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోషాదికారి యెనిశెట్టి భాస్కర్, మహిళా విభాగం అధ్యక్షురాలు యెనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోషాదికారిని తొడుపు సూరి స్వాతి, ఫిణిరాజ్, ఎనిశెట్టి కృష్ణయ్య, కాపర్తి ఇంద్రయ్య, ఎం.రవి ప్రకాష్, శ్రీకాంత్, ఈ.వెంకటేష్, పి.రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

హరికథ తెలుగు సంస్కృతిలో భాగం

-విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామ్మోహనరావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

హరికథా భాగవతార్ రామాంజనేయులును సత్కరిస్తున్న రామ్మోహనరావు

హనుమంతుని పరాక్రమశౌర్యలను వర్ణిస్తూ సాగే సుందరకాండ కథను పాల రామాంజనేయులు భాగవతార్ (భీమవరం) మధురం గాన నటన నాట్య మిళితంగా చెప్పి ఆకట్టుకున్నారు. ఆదివారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాల'లో భాగంగా పాల రామాంజనేయులు(భీమవరం) భాగవతార్‌చే 'సుందరకాండ' హరికథాగాన అద్భుతంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామ్మోహనరావు పాల్గొని హరికథ తెలుగు సంస్కృతిలో భాగం అన్నారు. అంతరించి పోకుండా కిన్నెర ఆర్ట్స్ డాక్టర్ రమణ సహకారం తో హరికథ కళా ప్రక్రియ కు వేదిక కల్పిస్తున్నారని అభినందించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పాలక వర్గ సభ్యుడు గుండు వల్లీస్వర్ అధ్యక్షత వహించిన వేదిక పై విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. హరికథాగానానికి వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంఎపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బెజుగం సురేష్ తండ్రి బెజుగం గాంధీ ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, సోషల్ మీడియా అధ్యక్షులు ఎల శేఖర్‌బాబు, దేవస్థానం డైరెక్టర్ బెజుగం ప్రసాద్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్, బండిపల్లి రమేష్‌గౌడ్, తాడిచెట్టు భూమయ్య, మామిండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి.ఎల్.రాజు, చిత్రంలో వడ్లమూరి కృష్ణస్వరూప్

కృష్ణను హత్య చేసిన వారిని ఉరి తీయాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కులాంతర వివాహం చేసుకున్న మాల సామాజిక వర్గానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణను సూర్యాపేట శివారులో అతి కిరాతకంగా హత్య చేసిన హంతకులకు ఉరి శిక్ష విధించాలని ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ (ఐహెచ్ఆర్‌సి) అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సంస్థ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తుంగతుర్తి ప్రాంతానికి చెందిన గౌడ, శెట్టి బలిజ కులానికి చెందిన ఒక యువతిని కొండ కృష్ణ ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. కాగా ఆమె బంధువులు, కొంత మంది కిరాయి హంతక ముఠా కలిసి రిపబ్లిక్‌నాడు 26వ తేదీన హత్య చేశారని ఆరోపించారు. హంతకులంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని, కేసు వాపస్ తీసుకోని రాజీకి రావాలని, హంతక ముఠా బంధు వర్గాన్ని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే కృష్ణ కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని, హంతకులను కఠినంగా శిక్షంచాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్, రఘునందనముదిరాజ్, షీబారాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణతంత్రదిన వజ్రోత్సవ కల్చరల్ ఫెస్టివల్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : భారతదేశంలోని మొత్తం 29 రాష్ట్రాల ప్రజలు పరస్పరం కలిసి జీవనం సాగిస్తున్న ఏకైకనేల హైదరాబాద్ నగరమన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నగరం మహోన్నత చరిత్ర కలిగి ఉందన్నారు. ప్రముఖ నటుడు మాదాల రవి మాట్లాడుతూ ప్రజాకళాకారులు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హైదరాబాద్ జిందాబాద్ ప్రతీ సంవత్సరం కల్చరల్ ఫెస్టివల్‌తోపోటు మెడికల్ క్యాంప్స్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు.. పోటోలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం గత 75ఏళ్లలో అనేకరంగాలతోపాటు కళారంగంలో కూడా వెనుకబడిపోవడం బాధాకరమన్నారు. సామాజానికి ఉపయోగపడే సాంఘిక పౌరాణిక నాటకాలను కళాప్రదర్శనలు మతతత్వంతో కాకుండా మానవత్వంతో ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, హైదరాబాద్ జిందాబాద్ సంయు ఆధ్వర్యంలో భారతదేశ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కల్చరల్ ఫెస్టివల్ వివిధ కళాప్రదర్శనలతో వైభవోపేతంగా జరిగింది. ఈనాటి కల్చరల్ ఫెస్టివల్‌లో మొత్తం 17 కళారూపాలు, 190 కళాకారులతో అద్భుత సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను మైమరపించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ గౌరవ అతిథులు జూలకంటి రంగారెడ్డి, మాదాలరవి, పాశం యాదగిరి, చొక్కాపు వెంకటరమణ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, ఎం.శ్రీనివాస్ తదితరులతో కలిసి కల్చరల్ ఫెస్టివల్‌తో ప్రదర్శనలిచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించడంతోపాటు జోనల్‌స్థాయి పోటీల్లో గెలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి ఎంతగానో అభినందించారు.

కల్చరల్ ఫెస్టివల్ ప్రదర్శనల్లోని దృశ్యాలు

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి చేయూత : ఎమ్మెల్యే

సరూర్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ప్రభుత్వం ఏది ఉన్నా ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిచ్చి వారి కోసం పని చేస్తామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో ఆదివారం జరిగిన విశ్వబ్రాహ్మణ సంఘం ఆరవ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు సంఘంగా ఏర్పడి వారి ప్రగతిని చాటుతూ సమస్యలు పరిష్కరించుకోవడానికి వీలుగా ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు జరుపుకుంటుండం అభినందనీయమన్నారు. విశ్వబ్రాహ్మణులు కోరుతున్నట్లుగా కమ్యూనిటీ హాల్ భవనం కోసం మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలో ఎక్కడో ఒక చోట స్థలం కేటాయించడానికి కృషి చేస్తామని ఆమె హామీనిచ్చారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఏర్పాటు చేసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ఆమె గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ విశ్వకర్మయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వకర్మీయుల సంక్షేమం కోసం బిజెపి తరపున గట్టిగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రిల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ నాయకుడు, మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, పెత్తుల్ల పుల్లారెడ్డి, డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీతా శ్రీకాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ అంకంగారి మంజుల కుమార్ గౌడ్, బిజెపి నేతలు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నాదర్‌గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకుడు వేములకొండ జంగాచారి, గన్నోజు రాజుచారి, అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యక్షుడు నరేష్‌చారి, కోశాధికారి పులియోజు వెంకటాచారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణపై కేంద్రం వివక్ష

భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరాజేశ్వర్‌రావు

సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఓరిగింది ఏమిలేదని, రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలు, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేసింది ఏమిలేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. బీహార్ రాష్ట్రానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిన కేంద్రం తెలంగాణపై వివక్ష చూపించిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

గ్యారీ ఉత్సవాల్లో పాల్గొన్న తలసాని



గ్యార్వీ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని సిటీలైట్ హోటల్ వద్ద ఉన్న దర్గాలో ఆదివారం నిర్వహించిన గ్యార్వీ ఉత్సవాలలో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,నాయకులు ప్రేమ్‌కుమార్, గౌరీశంకర్, వినయ్‌కుమార్, మహేష్, అర్జున్, శివకుమార్, నిర్వహకులు జావీద్, శివ పాల్గొన్నారు.

ట్రావెల్స్‌లో కాల్పులు..తప్పించుకుపోయిన దొంగలు

18 రోజులైనా దొరకని నిందితులు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : బీదర్ దొంగలు ఎటిఎం జమ చేసిన డబ్బులను దొంగిలించుకుని నగరంలోకి ప్రవేశించి జనవరి 16వ తేదీన అఫ్జల్‌గంజ్‌లోని ట్రావెల్స్ మేనేజర్‌పై తుపాకులతో కాల్పులు జరిపిన సంఘటన తెలిసిందే. ఈసంఘటన అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన విధితమే.. అప్పట్లో తీవ్ర కలకలం రేపిన విషయం తేలిసిందే. బీదర్ ఎటిఎంలో డబ్బులు జమ చేస్తున్న వ్యక్తులపై కాల్పులు జరిపి సుమారుగా 93 లక్షల నగదును దోచుకువెళ్లినట్లు ప్రచారంలో ఉంది. అయితే దొంగలు దొచుకున్న డబ్బులను తీసుకుని నగరంలోని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఉన్న రోషన్ ట్రావెల్స్‌కు చేరుకుని అక్కడి నుంచి చతీస్‌ఘడ్‌కు వెళ్లేందుకు బస్సు టిక్కెట్ బుక్‌చేసుకున్న రోషన్ ట్రావెల్స్ మేనేజర్‌గా కొనసాగుతున్న జహంగీర్(40) వారిని బస్సుటిక్కెట్ డబ్బులను అడిగాడు. దొంగలు వెంట తెచ్చుకున్న డబ్బుల సంచుల నుంచి డబ్బులకు బదులుగా తుపాకులతో కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి దొంగల ముఠా కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నామని అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు ఐదు పోలీసు బృందాలను పట్టు కునేందుకుగాను రంగంలోకి దింపి 18 రోజులు అవుతున్నప్పటికి అతిగతీ పురోగతి లేకుండా పోయిందా అనే అనుమానం కలుగుతుంది. తెలం గాణ పోలీసులు బీదర్ పోలీసుల సమన్వయం తో గాలిస్తున్నమంటున్నారు.కానీ దొంగల ముఠా ఆటో రిక్షాలో వెళ్లిన ఆటోరిక్షాను అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు తెలుస్తుంది. ఇంతకు తెలంగాణ సరిహద్దులు దాటి వెళ్లిపోయారు. ఎటిఎంలో 93 లక్షల రూపాయలు దొచుకున్న ముఠాను పట్టుకున్న లేక ఇంకా గాలిస్తున్నారా అనే సందేహం కలుగుతుంది.

ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం



డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

తార్నాక, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : తార్నాక విజయపురి వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటీజన్స్ వింగ్ సంయుక్త ఆధ్వర్యంలో మీ సేవా బిల్డింగ్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఉచిత కన్సల్టేషన్ చొరవ తీసుకొని సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఆర్థోపెడిక్ సర్